సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

98490 98674

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

భూలోకమ్మ ఆలయం ప్రారంభం



భూలోకమ్మ అమ్మవారికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి తదితరులు

పెదగంట్యాడ: జీవీఎంసీ 77వ వార్డు పరిధిలోని పాలవలస గ్రామంలో కొత్తగా నిర్మించిన భూలోకమ్మ అమ్మవారి ఆలయాన్ని ఆ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో ఉన్న ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్తగా ఆలయాన్ని నిర్మించామన్నారు. ఆలయ ప్రారంభోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కొత్తగా మంజూరైన పెన్షన్లు అందజేత



పెన్షన్లు అందజేస్తున్న కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 69వ వార్డులో కొత్తగా మంజూరైన పెన్షన్లను వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. శనివారం వార్డు పరిధి తుంగ్లాంలోని సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన కొత్త వారికి వితంతు, దివ్యాంగులు, వృద్ధాప్య పెన్షన్లను అందజేశామన్నారు. సచివాలయ వెల్ఫేర్ అడ్మిన్ కార్యదర్శి జయరాజ్, వెల్ఫేర్ కార్యదర్శి కిరణ్, గ్రామ నాయకులు నావాన సింహాచలం, పెట్ల అర్జున, కొల్లి కుంచారావు, కె.వినోద్ రెడ్డి, అంగ బాబూరావు, బల్లంకి అప్పారావు, గిడితూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన సీజీఎంకు హెచ్‌ఎంఎస్ అభినందనలు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ వర్క్స్ డివిజన్ సీజీఎం ఎన్.వి. స్వామిని స్టీల్ హెచ్‌ఎంఎస్ నాయకులు అభినందించారు. నూతన సీజీఎంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారు శాలువా కప్పి, బొకే అందజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జి.గణపతిరెడ్డి, డి.అప్పారావు, జి.అప్పలరాజు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తదితరులు

ఎంవీపీ కాలనీ: డిసెంబర్‌లో నిర్వహించనున్న వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌కు సంబంధించిన పోస్టర్‌ను మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు నగరంలోని ఓ ప్రభుత్వ అతిథి గృహంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ సుంకరి రవీంద్ర మాట్లాడుతూ డిసెంబర్ 23, 24న ఈ కన్వెన్షన్ జరగనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఎంవీపీ కాలనీలోని ఐఐఏఎం వేదికగా సమావేశాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఉప్పలపాటి శుభ, ద్వారకానాథ్, రాంజీ, రఘు, మధుసూదన్ కృష్ణంరాజు, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

జోహార్ రాజన్న..

వాడవాడలా వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి



70వ వార్డులో పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ఉరుకూటి చందు



ఉక్కు హిల్‌టాప్ కూడలి వద్ద వైఎస్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీయూసీ నాయకులు

అక్కిరెడ్డిపాలెం: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. 69వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. వార్డు మహిళా అధ్యక్షురాలు కమరున్నీసా బేగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మళ్ల కుమార్, పెట్ల అప్పారావు, ఇంజేటి సువర్ణ, చంద్రమణి, వేంకటేశ్వరరావు, డాక్టర్ ప్రసన్నకుమార్, సీహెచ్.సుశీల, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

- 68వ వార్డులో నాయకులు సంద్రాన నూకరాజు, వరదాడ వెంకటరమణ, గొంతిన వెంకటలక్ష్మి, ఈటి శ్యామలరావు తదితరులు వైఎస్ వర్ధంతికార్యక్రమంలో పాల్గొన్నారు.
- వైఎస్ విగ్రహానికి 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్‌ఘాట్ కృష్ణ, నీలాతి అచ్చిబాబు, కృష్ణంరాజు, రాజ్యలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 71వ వార్డులో వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, వార్డు సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.
- భెల్ (హెచ్‌పీవీపీ) ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో సంస్థ గుర్తింపు కార్యాలయంలో వైఎస్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్‌టీయూసీ నాయకుడు ఎస్.నవీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంటక్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబూరావు, సీటు ప్రధాన కార్యదర్శి జి.టి.పి.ప్రకాష్, ఎస్ఎం.సుభాని, ఐ.ప్రసన్న కుమార్, వి.ఆనందరావు, పి.అప్పారావు, రామకృష్ణ, పి.ఆనంద కుమార్, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో కొలువైన వైఎస్సార్

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు మహానేత స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. శనివారం వైఎస్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. 68వ వార్డు మిందిలోని జిల్లా పరిషత్ పాఠశాల ఎదురుగా గల వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వైఎస్సార్ సీపీ సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తి, వార్డు ఇన్‌చార్జ్ గుడివాడ లతీష్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

నిను మరువలేం రాజన్నా..!

పెదగంట్యాడ: అపర భగీరథుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు మరువలేమని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. వైఎస్ వర్ధంతిని మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బీసీ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి హాజరై వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను అమలు చేసిన ఘనంగా వైఎస్‌కే దక్కుతుందని కొనియాడారు. ఇప్పుడు తండ్రి బాటలోనే తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, మార్టుపూడి పరదేశి, పల్లా చినతల్లి, ధర్మాల శ్రీను, శ్రీనివాసరెడ్డి, మహేశ్వరరెడ్డి, గొందేశి వెంకట రమణారెడ్డి, పూర్ణనంద శర్మ, నాగిశెట్టి శ్రీను, బ్రహ్మయ్య, ఎస్ రాజారావు, రామలక్ష్మి, డి ఉమా, వెంపాడ అప్పారావు, సంపంగి ఈశ్వరరావు, బోడ్డ గోవింద్ తదితరులు పాల్గొన్నారు. పెదగంట్యాడ జంక్షన్‌లో 64 ,75వ వార్డుల అధ్యక్షులు ధర్మాల శ్రీను, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగిరెడ్డి హాజరై వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

74వ వార్డులో..

సిద్దేశ్వరం, దల్లివానిపాలెం, వైఎస్సార్ నగర్ తదితర ప్రాంతాల్లో 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

76వ వార్డులో..

వైఎస్సార్ సీపీ 76వ వార్డు నాయకుడు దొడ్డి రమణ ఆధ్వర్యంలో నడుపూరు గాంధీపార్కు వద్ద వైఎస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ జగదీష్, కులుకూరి తదితరులు పాల్గొన్నారు.

77వ వార్డులో..

వైఎస్సార్ సీపీ 77వ వార్డు పార్టీ కార్యాలయంలో వైఎస్ వర్ధంతిని కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు.

గాజువాకలో..

65వ వార్డులో కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు ఆధ్వర్యంలో కాకతీయ కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో పేదలకు బియ్యం పంపిణీ చేశారు. వార్డు నాయకులు పాల్గొన్నారు. 66వ వార్డులో కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. 72వ వార్డులో వార్డు అధ్యక్షుడు సీరట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చినగంట్యాడ పార్టీ కార్యాలయంలో వైఎస్ వర్ధంతి నిర్వహించారు. 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అగనంపూడి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు, కార్యక్రమంలో ఇల్లపు ప్రసాద్, జి పూర్ణనంద శర్మ, నక్క రమణబాబు, పిల్ల కోండలరావు, సాలపు అచ్చిబాబు పాల్గొన్నారు.



మిందిలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

చిరస్మరణీయుడు వైఎస్

అక్కిరెడ్డిపాలెం: వైఎస్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. కొత్తగాజువాక జంక్షన్‌లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, ఎస్.ఎం.డి.గౌస్, అచ్చింనాయుడు, పి.రామకృష్ణ, లక్ష్మి, చిత్రాడ అప్పారావు, పల్లా పెంటారావు, అన్నపూర్ణ, జోసెఫ్, బుజ్జి, లలిత తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కీర్తి అజరామరం

ఉక్కునగరం: తెలుగు జాతి ఉన్నంత వరకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కీర్తి నిలిచి ఉంటుందని స్టీల్ వైఎస్సార్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి వై. మస్తానప్ప అన్నారు. వైఎస్ వర్ధంతి సందర్భంగా శనివారం ఉక్కు హిల్‌టాప్ కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్నేటి రమణ, ఎం.ఎస్. రెడ్డి, సంపూర్ణం, బి. రామకృష్ణ, నల్లమల్లి శ్రీనివాస రెడ్డి, దరిగి రవి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

వార్డుల్లో సేవా కార్యక్రమాలు

కూర్మన్నపాలెం: వైఎస్ వర్ధంతిని వాడవాడలా నిర్వహించారు. 87వ వార్డు పరిధిలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు కోమటి రమాదేవి ఆధ్వర్యంలో వైఎస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులుకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు కోనేటి పారిపల్లి, వడ్లపూడి ఈశ్వరరావు, బలిరెడ్డి నాగేశ్వరరావు, కరణం లక్ష్మి, వర్రె రాజు, ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. వార్డు పరిధిలోని కూర్మన్నపాలెం జంక్షన్‌లో వైఎస్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, బొడ్డగోవింద్, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు. 88వ వార్డు కాపుజగ్గరాజుపేటలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నమ్మి శ్రీనివాస్‌ప్రసాద్, మాడిస అప్పలరాజు, మచ్చ రామకృష్ణ, బందం నూకరాజు, గుంట్ల లక్ష్మి పాల్గొన్నారు.



దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న 69వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు భోగాది సన్యాసిరావు



71వ వార్డు చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాజాన రామారావు



భెల్‌లో వైఎస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యూనియన్ నాయకులు



కొత్తగాజువాక జంక్షన్‌లో మహిళలకు చీరలు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేస్తున్న 87వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు



అగనంపూడిలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వరలక్ష్మి తదితరులు



కాకతీయ కూడలి వద్ద పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు



పెదగంట్యాడ జంక్షన్‌లో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తిప్పల వంశీరెడ్డి



పెదగంట్యాడ జంక్షన్‌లో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ధర్మాల శ్రీను, శ్రీనివాసరెడ్డి

మట్టి విగ్రహాలనే పూజిద్దాం

పెదగంట్యాడ: వినాయక చవితికి మట్టి విగ్రహాలను పూజించాలని జీవీఎంసీ జోన్-6 జోనల్ కమిషనర్ సింహాచలం అన్నారు. జీవీఎంసీ జోన్-6 జోనల్ కార్యాలయం వద్ద జోనల్ కమిషనర్ సింహాచలం, అసిస్టెంట్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎకో వైజాగ్‌లో భాగంగా మట్టి విగ్రహాల వినియోగంపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి హాని చేసినవారమవుతామన్నారు. మట్టి విగ్రహాల నిమజ్జనం కోసం గత ఏడాది మాదిరిగా ఏర్పాట్లు చేస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ రామారావు, ఆర్‌డబ్ల్యూ సభ్యులు, ఎన్‌జీవోలు, విగ్రహాల తయారీదారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: వినాయకచవితి, దేవీ నవరాత్రులకు మట్టి విగ్రహాలను మాత్రమే వాడాలని, ఎట్టి పరిస్థితుల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడకూడదని విగ్రహ తయారీదారులకు గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం, అసిస్టెంట్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. శనివారం ఎకో వైజాగ్‌లో భాగంగా జరిగిన కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను వాడితే భారీగా జరిమానా విధిస్తామన్నారు. పూజల అనంతరం మట్టి విగ్రహాల నిమజ్జనానికి అ ప్రాంతంలోనే ఏర్పాటు చేస్తామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు ఎకో ఫ్రెండ్లీ ప్రసాదం ప్లేట్లు, కప్పులను వాడాలని సూచించారు. వాటర్ ప్యాకెట్లు వాడకూడదని, వీటిపై ప్రత్యేకమైన టీంను ఏర్పాటు చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ రామారావు, ఎన్‌జీవోలు, విగ్రహ తయారీదారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సడలని ఉక్కు ఉద్యమం

కూర్మన్నపాలెం: దేశంలోని ఏ పరిశ్రమ కోసం కూడా ఇంతటి సుదీర్ఘ పోరాటం జరిగిన చరిత్ర లేదని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు చేస్తున్న విశాఖ ఉక్కు దీక్షకే ఈ ఘనత దక్కుతుందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న 933వ రోజు ఉక్కు రిలే నిరాహార దీక్షలో శనివారం సంస్థలోని పలు విభాగాల కార్మికులు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులనుద్దేశించి పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, విశాఖ ఉక్కు దీక్షను స్ఫూర్తిగా తీసుకుని దేశ వ్యాప్తంగా కార్మికవర్గం ఐక్యంగా ఉంటూ ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ప్లాంట్‌లో ఉన్న విభాగాలను పునఃప్రారంభించి ఉత్పత్తిని పెంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో పరిశ్రమను ప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగిస్తున్నట్లు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

ఎస్ఎస్ఏఏటీ బృందం పర్యటన

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్ర ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్, అకౌంటబులిటీ అండ్ ట్రాన్సపరెన్సీ (ఎస్ఎస్ఏఏటీ) బృందం 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం సచివాలయం పరిధిలోని బీఎల్ఓతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేసింది. శనివారం సచివాలయం పరిధి బీఎల్‌వో బండారు శ్రీనివాసరావు బృందాన్ని గ్రామంలో ఓటర్ల జనాభా ఆధారంగా ఓటర్ సీరియల్ నంబర్ల ప్రకారం సరిహద్దును చూపారు. ఈ సందర్భంగా సోషల్ ఆడిట్ బృందం సభ్యులు మాట్లాడుతూ 2024లో జరగనున్న సాధారణ, లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్ల సర్వే వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఓటర్ల పరిజ్ఞానం, ఓటర్ల వైఖరి వంటి అంశాలను సేకరించనున్నట్లు తెలిపారు. సేకరించిన వివరాలను రాష్ట్ర ఎన్నికల అధికారికి పొందుపర్చనున్నట్లు తెలిపారు. గాజువాక పరిధిలో పలు బృందాలు ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మోనటరింగ్ అధికారి వై.ఎర్రన్న, స్టేట్ రీసోర్స్ పర్సన్లు ఎం.తిరుపతిరావు, టి.వెంకటేశ్వరరావు, సీహెచ్.ఎస్.సాయన్న, రాయన్న, జిల్లా రీసోర్స్ పర్సన్లు బి.కృష్ణ, పి.సత్యనారాయణ, ఎస్.మనోజ్ పాల్గొన్నారు.



68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో బీఎల్ఓతో కలిసి సరిహద్దును పరిశీలిస్తున్న ఎస్ఎస్ఏఏటీ బృందం



కోరాడ జంక్షన్‌లో కురుస్తున్న వర్షం

పెదగంట్యాడ: వర్షం దంచి కొట్టింది.. ఉదయం నుంచి ఎండ తీవ్రంగా ఉండడం.. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఉపశమనం పొందారు. అప్పటి వరకూ ఉక్కపోతతో అల్లాడిన వారికి వర్షం ఊరటనిచ్చింది.

జోరుగా బ్రిడ్జి విస్తరణ పనులు

ఆరిలోవ: ఆరిలోవ ప్రాంతం నుంచి చినగదిలి నార్త్ షిరిడీ సాయిబాబా ఆలయం మీదుగా బీఆర్‌టీఎస్‌కు వెళ్లే దారిలో బ్రిడ్జి విస్తరణ పనులు జోరుగా జరుగుతున్నాయి. సూర్యతేజానగర్, పార్వతీనగర్‌ల మధ్యలో ఉన్న ఈ బ్రిడ్జిని జీవీఎంసీ వెడల్పు చేస్తోంది. ప్రస్తుతం ఈ పనులు జరుగుతుండటంతో పార్వతీనగర్ మీదుగా చినగదిలి వెళ్లే రహదారికి కొద్ది రోజులు బ్రేక్ పడింది. చినగదిలి సాయిబాబా గుడి నుంచి సూర్యతేజానగర్ వరకు ఇటీవల 15వ ఆర్థిక సంఘం నిధులతో డబుల్ రోడ్డు నిర్మించిన విషయం తెలిసిందే. అక్కడి నుంచి శ్రీకాంత్‌నగర్, పార్వతీనగర్ వెళ్లడానికి ఇరుకు బ్రిడ్జిని ప్రస్తుతం విస్తరిస్తున్నారు. ఈ పనుల్లో భాగంగా బ్రిడ్జికి ఇరుపక్కలా తవ్వేశారు. బ్రిడ్జి ముందు రోడ్డును తవ్వి గెడ్డ నుంచి వచ్చిన మురుగు నీటిని పక్క నుంచి పోవడానికి తాత్కాలిక మార్గం చూపారు. దీంతో ఈ రహదారి పూర్తిగా మూతపడింది. ఈ పనులు పూర్తయ్యేంత వరకు ఈ మార్గం మూసి ఉంటుందని, అటుగా ప్రయాణించే వాహన చోదకులు బాలాజీనగర్, తోటగరువు మీదుగా బీఆర్‌టీఎస్‌కు వెళ్లాలని జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు సూచిస్తున్నారు.

కుమ్మేసిన వాన

సాయంత్రం కురిసిన వానకు జీనజీవనం అస్తవ్యస్తమైంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.. గెడ్డలు, కాలువలు పొంగిపొర్లాయి.. రహదారులన్నీ చెరువులను తలపించాయి. ఉదయం నుంచి భానుడు భగభగ మండించినా ఆ తర్వాత చిన్నగా వర్షం ప్రారంభమైంది. సాయంత్రం నుంచి రాత్రి వరకూ ఒకే రీతిన వాన పడడంతో మండలంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో స్థానికులు బయట అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. పెదగంట్యాడ సచివాలయం 1, 2, 3 ప్రాంగణం మొత్తం వర్షపునీటితో నిండిపోయింది. చెరువులా మారిపోయింది. రైతుబజార్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉండడంతో రైతులు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లోని నివాసితుల ఇళ్లలోకి నీరు రావడంతో అవస్థలు పడ్డారు. రోడ్లన్నీ జలమయం కావడంతో వాహనచోదకులు, పాదచారులు రాకపోకలకు సాగించలేకపోయారు. అంతేకాకుండా గెడ్డలు పొంగిపొర్లాయి.



చినసడుపూరు సమీపంలో..

ఓబీసీ కోసం ఎదురుచూపు

అక్కిరెడ్డిపాలెం: శిష్ట కరణాలకు చెందిన ఎన్నో వేల కుటుంబాలు ఓబీసీ కోసం ఎదురు చూస్తున్నాయని అఖిల భారత శిష్ట కరణ సంఘం అధ్యక్షుడు డబ్బీరు వెంకట కృష్ణారావు అన్నారు. శనివారం గాజువాకలోని శిష్టకరణ సంఘం నాయకుడు స్వర్గీయ డబ్బీరు నారాయణరావు చిత్రపటానికి కృష్ణారావుతో పాటు ఏపీ శిష్ట కరణ బీసీ సాధికార సమితి కన్వీనర్ రాజు, గాజువాక శిష్ట కరణ సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన శిష్ట కరణ సమావేశంలో కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది శిష్ట కరణ కుటుంబాలు వలస వచ్చి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నో పేద శిష్ట కరణ కుటుంబాలు ఓబీసీ కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. ఓబీసీ సాధన కోసం కృషి చేయాలని డబ్బీరు వెంకట కృష్ణారావుకు గాజువాక సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గాజువాక సంఘం ప్రతినిధులు బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, కరకవలస గౌరీ ప్రసాదరావు, మణిపాత్రుని సత్యనారాయణ, ప్రతాపరావు, శ్రీనివాసరావు, నాగుమంత్రి వెంకటేశ్వరరావు, డబ్బీరు హరికుమార్, డబ్బీరు శ్రీకాంత్, పి.ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.



శిష్టకరణ సంఘం ప్రతినిధులతో అఖిల భారత శిష్ట కరణ సంఘం అధ్యక్షుడు వెంకట కృష్ణారావు

అష్టలక్ష్మీదేవి సహిత మహాలక్ష్మికి కుంకుమార్చన

సీతంపేట: శ్రీవెంకట అన్నమాచార్య సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం శంకరమఠంలో అష్టలక్ష్మీదేవి సహిత మహాలక్ష్మి అమ్మవారి కుంకుమార్చన నిర్వహించారు. శ్రీరామ్ రామ్ గురూజీ పర్యవేక్షణలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ కొఠారి సునీత మాట్లాడుతూ తాళ్లపాక స్వామీజీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. రామ్ రామ్ గురూజీ మాట్లాడుతూ శ్రావణ మాసంలో ఇటువంటి పూజలు చేయడం వల్ల జనులందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ శ్రావణ మాసంలో ఇటువంటి పూజలు చేయాలన్నారు. కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తుల నుంచి ఎటువంటి రుసుం తీసుకోకుండా నిర్వహించిన అన్నమాచార్య ట్రస్టు సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సుమారు 500 మంది మహిళలు పాల్గొన్నారు.



కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు